**బంగ్లాదేశ్ కు ప్రధాని అధికార పర్యటన (జూన్ 6-7, 2015)**

మే 26, 2015

బంగ్లాదేశ్ ప్రధాన మంత్రి HE షేఖ్ హసీనా ఆహ్వానం మేరకు, ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ జూన్ 6-7, 2015 లలో బంగ్లాదేశ్ లో అధికార పర్యటన చేయనున్నారు. ద్వైపాక్షిక బంధానికి భారత్ ఇస్తున్న ప్రాముఖ్యత, ప్రధాన మంత్రి మొదటి సారిగా బంగ్లాదేశ్ కు చేస్తున్న ఈ పర్యటన ప్రతిబింబిస్తుంది. భారత్ మరియు బంగ్లాదేశ్ ల మధ్య వున్న స్నేహ బంధాన్ని మరియు నమ్మకాన్ని ఈ పర్యటన మరింత బలపరచటమే కాకుండా రెండు దేశాల మధ్య సాకరాత్మక బంధాన్ని మరింత విస్తృతం చేయగలదు.

ఈ పర్యటనలో, ప్రధాన మంత్రి బంగ్లాదేశ్ ప్రధాన మంత్రి HE షేఖ్ హసీనా తో చర్చలు జరుపుతారు. అక్కడ తన కార్యక్రమాలలో భాగంగా, ప్రధాన మంత్రి బంగ్లాదేశ్ రాష్ట్రపతి HE మహమ్మద్ అబ్దుల్ హమీద్ ను కూడా వెళ్ళి కలుస్తారు.

న్యూ ఢిల్లీ
మే 26, 2015